# రైతుల్ని బలవంతంగా నిర్వాసితులను చేస్తే ఊరుకోము

**- సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి**



**చింతపల్లి, సెప్టెంబర్ 23 ప్రభ:** త్రిబుల్ ఆర్ పేరుతో పేదల రైతుల భూములు బలవంతంగా గుంజుకుంటే ఊరుకోమని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మంగళవారం చింతపల్లి మండలంలోని కుర్మపల్లి కిష్టరాంపల్లి గ్రామాల్లో త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలవంతపు భూసేకరణ చేసి పేద రైతులను భూముల నుండి దూరం చేయొద్దని ముఖ్యంగా రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు సందర్భంగా ఇప్పటికి మూడుసార్లు అలైన్మెంట్ మార్చారని దానితో అనేకమంది రైతులు భూములు పోతాయని ఆందోళనలో ఇబ్బందులు పడుతున్నారని ఎకరా రెండు ఎకరాల భూమిని నమ్ముకుని కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్న రైతులు అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారని తెలియజేశారు

చిన్నాసన్న కారు రైతుల నుంచి భూములు లాక్కోవద్దని పెద్దల భూములకు రెక్కలు వచ్చే విధంగా ధరలు విపరీతంగా పెరిగే విధంగా రోడ్లను ప్రాజెక్టులను ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయని పేదల పొట్టలు కొట్టే పద్ధతుల్లో వ్యవహరిస్తున్న ప్రభుత్వాలు తమ విధానాలు మార్చుకోవాలని లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు రీజనల్ రింగ్ రోడ్డు ప్రతిపాదన అంతా ఎక్కువ మంది పేదల భూములు పోయే విధంగా ఉన్నాదని పేదల బతుకులు నాశనం చేసే విధానాన్ని మార్చుకొని అనుకూలమైన ప్రాంతాల్లో రింగ్ రోడ్డును ఏర్పాటు చేయాలని ఎక్కువ శాతం బలవంతంగా తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని అట్టి విధానాన్ని మానుకోవాలని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ఉండాలి అంతేకానీ వారి జీవన జీవనోపాధికి ఆటంకం కాకూడదని తెలిపారు గతంలో చేసిన అలైన్మెంట్ ప్రకారమే రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని చావైనా చస్తాము కానీ మా భూముల్ని వదులుకోమని వందకు వంద శాతం రైతులు చెబుతున్నారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు 2013 భూ చట్టం ప్రకారంగా మార్కెట్ రేటుకు మూడు రెట్లు చెల్లించాల్సి ఉందని అదేవిధంగా బలవంతంగా భూసేకరణ చేయొద్దని భూములు కోల్పోతున్న రైతుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి కుటుంబాన్ని ఆదుకునే పద్ధతుల్లో చర్యలు చేపట్టాలని ఉన్న వాటిని తుంగలో దక్కి రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేస్తే తగుమూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

భూములు కోల్పోతున్న రైతులంతా రాజకీయాల కతీతంగా ఐక్యంగా తమ భూముల్ని కాపాడుకోవడం కోసం ఉద్యమించాలని అలాంటి ఉద్యమాలకు రైతుల పక్షాన సిపిఎం పార్టీ నిలబడుతుందని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండా శ్రీశైలం, చింతపల్లి మండల కార్యదర్శి ఉడుగుండ్ల రాములు, నాయకులు పోలే యాదయ్య, బ్రహ్మం, కడారి కృష్ణయ్య, వెంకటేశం, శ్రీనివాసు, రవి, అంజయ్య. యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో
# ఆసుపత్రి డివైసిఎంఓ కి ఘనసన్మానం

**-యాదవులు అన్ని రంగాలలో రాణించాలి.**
**-పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు గంగులు యాదవ్.**



**మంచిర్యాల జిల,సెప్టెంబర్ 23 ప్రభ** మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి లో ఇటీవల నూతనంగా డివైసిఎంఓగా బాధ్యతలు చేపట్టిన చెస్ట్ ఫిజిషియన్,సీనియర్ డాక్టర్ మధు కుమార్ యాదవ్ ను మున్సిపల్ పరిధి పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు పురుషోత్తం గంగులు యాదవ్ అధ్యక్షతనలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ... యాదవ కులమంటేనే చరిత్ర అని, యాదవులు అన్ని రంగాలలో రాణించాలని, ఇప్పుడున్న సమయంలో యాదవుల ఐక్యత చాలా అవసరమని అన్నారు. ఈ సందర్భంగా డివైసిఎంఓ పట్టణ యాదవ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎలవేన గంగన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎనగంటి సంపత్ యాదవ్, ఉపాధ్యక్షులు సంగ రవి యాదవ్, పిల్లి సతీష్ యాదవ్, గోగు ప్రకాష్ యాదవ్, సంగబుచ్చయ్య యాదవ్, మాజీ వార్డ్ కౌన్సిలర్ పొలం సత్యం యాదవ్, మోహన్ యాదవ్, తిరుపతి యాదవ్, ఎద్దు శ్రీనివాస్ యాదవ్, ర్యాకల మల్లేష్ యాదవ్, ఆసుపత్రి సిబ్బంది మేకల రాజయ్య యాదవ్, రమేష్ యాదవ్, చేరాలు యాదవ్ లు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో బతుకమ్మ సంబరాలు

**టేక్మాల్ ,సెప్టెంబర్ 23 ప్రభ** మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో ఉన్న కేంద్రాల్లో కాదులూరుగ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ మాసం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న పోషక పదార్థాలను ప్రదర్శించారు. పోషకాహారంపై చిన్నారులు, గర్భిణి స్త్రీలకు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ మునగ ఆకులు విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటాయి, ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఆయా కంశమ తదితరులు పాల్గొన్నారు



# వికలాంగుల పెన్షన్ ప్రభుత్వం ఆరువేలకు పెంచాలి

**-కొత్త పెన్షన్స్ మంజూరి చెయ్యాలి**
**-కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు పెంచుతామన్న పెన్షన్లు**
**-ఇంకా మంజూరు చేయలేదు**
**-వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు కసాల యాదయ్య**
**- చేవెళ్ళ ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఇచ్చిన వేదిక నాయకులు**



**చేవెళ్ళ, సెప్టెంబర్ 23 ప్రభ** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఎన్నికల హామీలో వికలాంగులకు పెంచుతామన్న ఆరువేల రూపాయల పెన్షన్ వెంటనే పెంచాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా నాయకులు కసాల యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయంలో ఆయన పలువురితో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ ఆరువేలు రూపాయలకు పెంచాలని, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని కోరారు . అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000లకు, అలాగే వృద్ధులు, వితంతువులతో పాటు మిగతా చేయూత పెన్షన్స్ 2016 నుండి 4000 లకు పెంచుతామని హామీ ఇచ్చారని ఇప్పటి వరకు వాటి ఊసే లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతున్నా ఇచ్చిన హామీ ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. పెన్షన్ పెంచకుండానే ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్స్ లలో 1.92 లక్షల మంది పెన్షన్స్ 21 నెలల కాలంలో రద్దు చేశారని తెలిపారు . 2023 డిసెంబర్ నెలలో ప్రజాపాలన పేరుతో కొత్త పెన్షన్స్ కోసం ప్రభుత్వం లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తే 24.85 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారని చెప్పుకొచ్చారు. కొత్త పెన్షన్స్ కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించక పోవడం పట్ల అసహన వ్యక్తం చేశారు. 2025-26 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ప్రభుత్వం చేయూత పెన్షన్స్ కోసం అవసరమైన నిధులు కేటాయించలేదని పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు బోడ శ్రీనివాస్, మొయినాబాద్ మండల నాయకులు కుమార్, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కంకణాల ధశరథమ్మ ప్రథమ వర్ధంతి

**- విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి**



**చింతపల్లి సెప్టెంబర్ 23 ప్రభ** చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి గారి మాతృమూర్తి ధశరథమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్య నాయక్, వద్య రమేష్ నాయక్, పల్ల ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కంకణాల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**గోదావరిఖని న్యూస్,సెప్టెంబర్ 23 ప్రభ** రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ కి మాజీ మంత్రి వర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కోరుకంటి చందర్ తమ జన్మదినం సందర్భంగా మంగళవారం హైదరాబాదు లో కేటీఆర్ గారిని కలిసారు. కేటీఆర్ శాలువాతో సన్మానించి తమ ఆశీస్సులు అందించారు.

## ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం

**- పరపాలక సంఘం ప్రత్యేక అధికారి శ్రీనివాస్.**
**- కమిషనర్ వాణి రెడ్డి.**




**మహేశ్వరం, సెప్టెంబర్ 23 ప్రభ** ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని పురపాలక సంఘం ప్రత్యేక అధికారి బోనగిరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం 10 వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని తుక్కుగూడ పురపాలక సంఘం కార్యాలయం వద్ద ఆయుర్వేద మందులను కమిషనర్ వాణి రెడ్డి తో కలిసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యజీవితంలో తినే ఆహారంలో ఎన్నో కల్తి పదార్థాలు ఉండడంవల్ల నిత్యం ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజలు తినే ఆహారంలో జాగ్రత్తలు పాటించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు బీపీ, షుగర్ టెస్టులను నిర్వహించి ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ మహిపాల్, మేనేజర్ సౌమిక్, ఆర్ ఐ మల్లేష్, జిల్లా ఇన్చార్జి జయశ్రీ, డాక్టర్లు ఉమారాణి, జయప్రకాశ్, శశికళ, శృతి, సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల విగ్రహావిష్కరణకు రావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించిన నేతలు



**మహేశ్వరం, సెప్టెంబర్ 23 ప్రభ** మహేశ్వరం మండల కేంద్రంలో ఈనెల 26, 27 న జరిగే విగ్రహాల ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న చాకలి ఐలమ్మ, కొండా లక్ష్మణ్ బాపూజీ ల విగ్రహావిష్కరణకు రావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ శివగంగ దేవాలయ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ నాయకులు అంబయ్య యాదవ్, ఆనందం, కడమోని ప్రభాకర్, నవీన్, దుడ్డు కృష్ణ యాదవ్, జోరల రమేష్, రజక సంఘం అధ్యక్షుడు బజార్ నరేష్, సంఘం నాయకులు కుమార్, శంకర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

